నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
3 జనవరి 2024
పేజీలు 8

### గాజా కాల్పులపై తీర్మానం

గాజాలో కాల్పుల విరమణ పాటించాలని, హమాస్ వద్ద బందీలుగా ఉన్న వారిని తక్షణమే విడుదల చేయాలని, పాలస్తీనియన్లకు తక్షణం మానవతా సాయం అందించాలని ప్రతిపాదిస్తూ ఈజిప్ట్ ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో ప్రవేశ పెట్టిన తీర్మానం డిసెంబర్ 12న ఆమోదం పొందింది. ఈ తీర్మానానికి భారత్‌తో సహా 153 దేశాలు అనుకూలంగా, 10 దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. 23 దేశాలు గైర్హాజరయ్యాయి.

# జాతీయం

### డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్

- నీతి ఆయోగ్ జూలై 17న విడుదల చేసిన ‘నేషనల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్-ఏ ప్రోగ్రెస్ రివ్యూ 2023’ నివేదిక ప్రకారం 2015-16 నుంచి 2019-21 మధ్య ఐదేళ్ల కాలంలో బహుముఖ పేదరికం నుంచి 13.5 కోట్ల మంది భారతీయులు బయటపడ్డారు. 12 కొలమానాల ఆధారంగా రాష్ట్రాల పరిస్థితులను నీతి ఆయోగ్ అంచనా వేసింది. యూపీ, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో రికార్డు స్థాయిలో పేదరిక తగ్గుదల కనిపించింది. గత ఐదేండ్లలో తెలంగాణలో 7.30 శాతం మంది పేదరికం నుంచి విముక్తి పొందారు. అదే దేశవ్యాప్తంగా ఈ ఐదేళ్ల కాలంలో పేదరికం 24.85 నుంచి 14.96 శాతానికి అంటే దాదాపు 10 శాతం తగ్గింది.

### పెండింగ్‌లో కేసులు

- దేశ న్యాయస్థానాల్లో జూలై 1 నాటికి హైకోర్టుల్లో 71 వేలకు పైగా కేసులు, అంతకంటే కింది కోర్టుల్లో 1.02 లక్షల కేసులు 30 ఏళ్లకు పైబడి పెండింగ్‌లో ఉన్నాయి. కోర్టుల్లో మొత్తం పెండింగ్ కేసుల సంఖ్య ఐదు కోట్లు దాటాయి.

### 7500 గ్రామాల మట్టితో అమృత్ వాటిక

- అమరవీరుల సంస్మరణార్థం ప్రధాని మోదీ ప్రకటించిన మేరీ మాటీ - మేరాదేశ్ కార్యక్రమంలో భాగంగా దేశంలోని 7500 గ్రామాల నుంచి ప్రత్యేక పాత్రల్లో మట్టిని సేకరించి జూలై 30న ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ముగింపు సందర్భంగా కర్తవ్య పథ్‌లో దేశవ్యాప్తంగా సేకరించిన మట్టితో, మొక్కలతో అమృత వాటిక నిర్మిస్తారు.

### కేరళ @ కేరళం



- కేరళ పేరును కేరళంగా మార్చుతూ కేరళ అసెంబ్లీ ఆగస్టు 9న ఏకగ్రీవ తీర్మానం చేసి, రాజ్యాంగంలోని 8ఎ షెడ్యూల్‌లో ఉన్న అన్ని భాషల్లో ఈ పేరును మార్చుతూ ప్రతిపాదించారు.

### పెరిగిన పులుల సంఖ్య

- దేశంలో 2006లో 1411 పులులు ఉండగా 2022 నాటికి 3,682కు పెరిగాయి.

### జనవిశ్వాస్ సవరణ చట్టం

- వ్యాపారాలను సులభతరం చేసేందుకు చిన్న చిన్న తప్పిదాలను నేరంగా పరిగణించి శిక్షించేందుకు వీలున్న నిబంధనలను రద్దు చేసి జన్ విశ్వాస్ నిబంధనల సవరణ చట్టాన్ని ఆగస్టులో తీసుకు వచ్చారు. దీని వల్ల 42 చట్టాల్లోని 183 నిబంధనల్లో మార్పులు జరిగాయి.

### నేషనల్ క్యాపిటల్ బిల్లు

- జాతీయ రాజధాని ప్రాంత(సవరణ) బిల్లు 2023 ఆగస్టులో చట్టంగా రూపొందించారు. ఇది దేశ రాజధాని ప్రాంతం అయిన ఢిల్లీలో అధికారుల నియమాలు, బదిలీలపై కేంద్ర ప్రభుత్వానికి నియంత్రణ కల్పిస్తుంది.

### సినిమాటోగ్రఫీ చట్ట సవరణ బిల్లు

- సినిమాటోగ్రఫీ చట్టం 1952కు సవరణలు చేస్తూ రూపొందించిన సినిమాటోగ్రఫీ (చట్టసవరణ) బిల్లు-2023 ఆగస్టు 4న రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. పైరసీలకు అడ్డుకట్ట పడటంతోపాటు ఈ కొత్త చట్టం ప్రకారం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) సినిమాలకు ఇకపై యూ, యూ/వి, ఎ, ఎస్ సర్టిఫికెట్ల స్థానంలో వయస్సు ఆధారిత సర్టిఫికెట్లు జారీ చేస్తుంది.

### డేటా ప్రొటెక్షన్ బిల్లు

- ఒకవ్యక్తి వ్యక్తిగత సమాచారాన్ని ఒక సంస్థ సేకరించాలనుకున్నప్పుడు ఆ వ్యక్తి నుంచి తప్పని సరి అనుమతి తీసుకోవడం, ఒక వేళ డిజిటల్ యూజర్ల డేటా గోప్యతను కాపాడలేకపోయినా, సమాచార దుర్వినియోగానికి పాల్పడినా రూ.50 కోట్ల నుంచి గరిష్ఠంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశమున్న అనేక అంశాలు గల డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు రాష్ట్రపతి ఆమోదముద్రతో 2023 ఆగస్టు 12న చట్ట రూపం దాల్చింది.

### ఆకర్షణీయ నగరాల జాబితా

- కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ నిర్వహించిన 4వ ఆకర్షణీయ నగరాలు 2022 సంవత్సరానికి ఇండోర్ ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయస్థానంలో సూరత్, తృతీయ స్థానంలో ఆగ్రా నిలిచాయి. ఘన వ్యర్థాల నిర్వహణలో కాకినాడకు రెండో స్థానం దక్కింది. సెప్టెంబర్ 27న రాష్ట్రపతి ఇండోర్‌లో బహుమతులు ప్రధానం చేశారు.

### రూ.100 స్మారక నాణేం

- దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముద్రించిన రూ. 100 స్మారక నాణేన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేశారు.

### విశ్వకర్మ యోజన పథకం

- సంప్రదాయ కళలు కళాకారుల్ని ప్రోత్సహించేందుకు 13 వేల కోట్ల రూపాలయతో విశ్వకర్మ యోజన పథకాన్ని సెప్టెంబర్ 11న ప్రధాని మోదీ పారంభించారు.

### సైన్స్ అవార్డుల స్థానంలో విజ్ఞాన్

- సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ రంగాల్లో విశేష కృషి చేసిన శాస్త్రవేత్తలకు ఏటా ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పురస్కారాలను అందించనుంది. దానికోసం ప్రస్తుతం ఉన్న దాదాపు 300 రకాల సైన్స్ అవార్డులను రద్దు చేస్తూ వాటి స్థానంలో రాష్ట్రీయ విజ్ఞాన్ అత్యున్నత పురస్కారాలను ఏర్పాటు చేయనుంది. దీని కోసం విజ్ఞాన్ రత్న, విజ్ఞాన్ శ్రీ, విజ్ఞాన్ యువ శాంతి స్వరూప్ భట్నాగర్ విజ్ఞాన్ టీం వంటి నాలుగు కేటగిరీలను ఏర్పాటు చేయనున్నారు.

### వన్ నేషన్ వన్ ఐడీ

- వన్‌నేషన్ వన్‌ఐడీ పేరుతో 17 అంకెలు గల అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) కార్డు ఆధార్ తరహాలో దేశంలోని విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేకంగా తీసుకురానున్నారు. ఇది కేజీ నుంచి పీజీ వరకూ చదువుతున్న విద్యార్థులందరికీ వర్తిస్తుంది.

### తొలి సెమీ హై స్పీడ్ ప్రాంతీయ రైలు



- దేశంలో తొలి సెమీ హై స్పీడ్ ప్రాంతీయ రైలు సర్వీస్ (ఆర్‌ఆర్‌టీఎస్)ను ప్రధాని మోదీ అక్టోబర్ 11న ఉత్తర ప్రదేశ్‌లోని సహిబాబాద్‌లో ప్రారంభించారు. ఢిల్లీ, ఘజియాబాద్, మీరట్, ఆర్‌ఆర్‌టీఎస్ కారిడార్‌లో సహిబాబాద్ -దుహాయ్ డిపోస్టేషన్ల మధ్య ప్రస్తుతం ఈ రైలు గంటకు 180 కి.మీ. వేగంతో ప్రయాణిస్తుంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం 2025 నాటికి పూర్తికానుంది.

### సోషల్ సైన్సెస్ కమిటీ సిఫారసులు

- జాతీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (ఎన్‌సీఈఆర్‌టీ)కు చెందిన సోషల్ సైన్సెస్ కమిటీ 2022 నూతన విద్యా విధానంలో తీసుకురావలసిన మార్పులపై సిఫారసులు చేస్తూ పాఠశాలల స్థాయిలో అన్ని తరగతులు పాఠ్యపుస్తకాల్లో ఇండియా స్థానంలో భారత్‌ను చేర్చాలని ప్రాచీన చరిత్ర స్థానంలో క్లాసికల్ హిస్టరీని ప్రవేశ పెట్టాలని ఇండియన్ నాలెడ్జ్ సిస్టం (EKS)ను ప్రవేశ పెట్టాలని, భారతీయ రాజుల విజయాల గురించి తెలపాలని ఎన్‌సీఈఆర్‌టీకి ఈ కమిటీ సూచించింది. కమిటీ చైర్మన్ ప్రొ. సి.ఐ. ఇసాక్ అక్టోబర్‌లో ప్రకటించారు.

### అలీగఢ్ ఇకపై హరిగఢ్

- ఉత్తర ప్రదేశ్‌లోని అలీగఢ్ నగరం పేరును హరిగఢ్‌గా మార్చుతూ నగర మున్సిపల్ కార్పొరేషన్ నవంబర్ 6న తీర్మానాన్ని ఆమోదించి, ఆ ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వ ఆమోదానికి పంపింది.

### ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

- దేశంలోని 1.6 లక్షల ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్‌నెస్ కేంద్రాలను ఇకపై ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లుగా వ్యవహరించాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ మంత్రిత్వ నవంబర్ 25న ప్రకటించింది. ‘ఆరోగ్యం పరమం ధనం’ అనే శీర్షికను కూడా ఈ పేరుకు ట్యాగ్‌లైన్‌గా పెట్టారు.

### మరో ఐదేళ్లు గరీబ్ కల్యాణ్ అన్న యోజన

- 2023 డిసెంబర్ 31తో ముగియనున్న ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై)ను మరో ఐదేళ్లు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం నవంబర్‌లో నిర్ణయం తీసుకుంది. కొవిడ్-19 సమయంలో పేదలకు అండగా నిలవడానికి ఈ పథకాన్ని ఏప్రిల్ 2020లో ప్రారంభించారు. ఈ పథకం కింద మరో ఐదేళ్లపాటు దేశంలోని 81కోట్ల మంది రేషన్ కార్డు దారులకు ఉచితంగా రేషన్ అందనుంది.

### ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమే

- ఆర్టికల్ 370 ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసే అధికారం రాష్ట్రపతికి ఉందని, జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగబద్ధమేనని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం డిసెంబర్ 11న తీర్పు ఇచ్చింది. ఈ రాజ్యాంగ ధర్మాసనంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా సభ్యులుగా ఉన్నారు. జస్టిస్ సంజయ్, జస్టిస్ ఖన్నాలు ప్రధాన న్యాయమూర్తి తీర్పుతో ఏకగ్రీవంగా అంగీకరిస్తూనే తమ సొంత తీర్పులను సైతం వెలువరించారు.

### ఎలిఫెంట్ కారిడార్లు



- కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ దేశంలోని 15 రాష్ట్రాల్లో 150 ఎలిఫెంట్ కారిడార్లను గుర్తించింది. అత్యధికంగా 26 కారిడార్లు ఒక్క పశ్చిమ బెంగాల్‌లోనే ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 60 శాతం ఏనుగులు మన దేశంలోనే ఉన్నాయి.

### వర్చువల్‌గా వికసిత్ భారత్

- భారతదేశాభివృద్ధికి యువత ఆలోచనలు పంచుకోవడానికి ప్రధాని మోదీ డిసెంబర్11న వికసిత్‌భారత్@ 2047 వాయిస్ ఆఫ్ యూత్ ఆన్‌లైన్ వేదికను వర్చువల్‌గా ప్రారంభించారు.
- MYGOV పోర్టల్ ద్వారా తమ ఆలోచనలు యువత పంచుకోవచ్చు. 10 ఉత్తమ ఆలోచనలకు బహుమతులు లభిస్తాయి.

### ఎస్ఎస్‌డీపీలో ప్రథమ స్థానంలో సిక్కిం

- కేంద్రగణాంక శాఖ 2022-23 కాలానికి గణించిన లెక్కల ప్రకారం 33 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తలసరి నికర రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (ఎస్ఎస్‌డీపీ)లో 4,44, 768 రూపాయల తలసరి ఆదాయంలో సిక్కిం ప్రథమస్థానంలో ఉండగా ఢిల్లీ రెండోస్థానంలో, తెలంగాణ మూడోస్థానంలో ఉన్నాయి.

### పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

- ఎన్ఎస్ఎస్ఓ కి సంబంధించి పీఎల్ఎఫ్ఎస్ (పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరంలో పట్టభద్రుల, నిరుద్యోగ రేటు 13.4 శాతానికి తగ్గింది. ఇది 2021-22లో 14.9 శాతం ఉంది. చండీగఢ్‌లో అత్యల్పంగా 5.6 శాతం ఉండగా అండమాన్ నికోబార్ దీవుల్లో అత్యధికంగా 33 శాతంగా ఉంది.

### క్రిమినల్ జస్టిస్ బిల్లులకు ఆమోదం

- పార్లమెంటు ఆమోదించిన మూడు కొత్త క్రిమినల్ జస్టిస్ బిల్లులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25న ఆమోదం తెలిపారు. ఈ కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య చట్టం. ఇవి ఇండియన్ పీనల్ కోడ్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1872 నాటి ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో తీసుకొచ్చారు. ఈ మూడు చట్టాలు వివిధ నేరాలు, వాటికి శిక్షల నిర్వచనాన్ని స్పష్టంగా కలిగి ఉండటం ద్వారా న్యాయ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయనున్నాయని, కొత్త చట్టాలు శిక్షలకు బదులు న్యాయం అందించడంపై దృష్టిని సారించాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

### అతిపెద్ద ధ్యానకేంద్రం



- దేశంలోనే అతి పెద్ద ధ్యాన కేంద్రం సర్వేద మహామందిర్‌ను ప్రధాని డిసెంబర్ 18న వారణాసిలో ప్రారంభించారు. దీనిలో ఒకే సారి 20 వేలమంది ధ్యానం చేసుకునే వీలుంది.

### సాధారణ సమ్మతిని ఉపసంహరించుకున్న 10 రాష్ట్రాలు

- ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ (డీఎస్‌పీఈ) చట్టం, 1946లోని సెక్షన్ 6 ప్రకారం తమ అధికార పరిధిలో సీబీఐ దర్యాప్తు చేయడానికి, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ సమ్మతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇటీవల పంజాబ్, జార్ఖండ్, కేరళ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, తెలంగాణ, మేఘాలయ, తమిళనాడు తమ సాధారణ సమ్మతిని ఉపసంహరించుకున్నాయి.

### టెలీకమ్యూనికేషన్స్ బిల్లు ఆమోదం

- ‘టెలీకమ్యూనికేషన్స్ బిల్లు - 2023‘పై రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఇప్పటివరకు భారతదేశంలో టెలీకం సేవలను నియంత్రించే ‘టెలీగ్రాఫ్ చట్టం 1885‘ స్థానంలో దీన్ని తీసుకుకొచ్చారు. స్పెక్ట్రమ్ బ్యాండ్‌లను రిజర్వ్ చేయడం, సర్వీస్ ప్రొవైడర్లు, ప్రభుత్వం మధ్య వివాద పరిష్కార యంత్రాంగాల ఏర్పాటు తదితర అంశాలు టెలీకమ్యూనికేషన్స్ చట్టంలో ఉన్నాయి.

### PM-JANMAN పథకం

- గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతిష్ఠాత్మకమైన ప్రధానమంత్రి-జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (PM-JANMAN) పథకాన్ని ప్రారంభించింది. ముఖ్యంగా దుర్బల గిరిజన సమూహాల (PVTGలు) అభ్యున్నతి లక్ష్యంగా ప్రారంభించిన ఈ పథకం వారి ప్రత్యేక సమస్యలపై దృష్టి పెడుతుంది. అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది.
- జార్ఖండ్‌లోని ఖుంటిలో నవంబర్ 15న జన జాతీయ గౌరవ్ దివస్ సంస్మరణ (ఆదివాసీ నాయకుడు బిర్సా ముండా జయంతి) సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ‘ప్రధాన మంత్రి- దుర్బల బలహీన గిరిజన సమూహాల (PM PVTG) అభివృద్ధి మిషన్’ను ప్రకటించారు. దీనికి అనుసంధానంగా తీసుకువచ్చిందే ఈ (PM-JANMAN) పథకం .

### మహిళాబిల్లు ఆమోదం

- నారీ శక్తి వందన్ అధినియమ్ బిల్లు 2023 (మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు)ను కొత్త పార్లమెంట్ భవనంలో తొలి బిల్లుగా సెప్టెంబర్ 19న ప్రవేశపెట్టారు. ఉభయసభల్లో ఆమోదించిన ఈ బిల్లు సెప్టెంబర్ 28న రాష్ట్రపతి ఆమోద ముద్ర పొంది చట్టంగా రూపొందింది. దీనితో చట్టసభల్లో 33 శాతం స్థానాలు మహిళలకు దక్కడానికి మార్గం సుగమం అయ్యింది.



### అతిపెద్ద పులుల అభయారణ్యం

- మధ్యప్రదేశ్‌లోని సాగర్, దామోహ్, నర్సింగ్‌పూర్, రేసిన్ జిల్లాల్లో విస్తరించి ఉన్న నౌరదేహి వన్యప్రాణి అభయారణ్యం, రాణి దుర్గావతి వన్యప్రాణి అభయారణ్యాలను కలిపి 2,300 కిలోమీటర్ల విస్తీర్ణంలో దేశంలోనే అతిపెద్ద పులుల అభయారణ్యాన్ని ఏర్పాటు చేయడానికి నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.



మిగతా 7వ పేజీలో...